RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 258

శనివారం
సెప్టెంబర్ 13, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



శరన్నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్ల పరిశీలన

3లో..

# బీఆర్ఎస్‌లోనే ఉన్నాం..!

- స్పీకర్‌కు 8 మంది ఎమ్మెల్యేల సమాధానం
- అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామని వివరణ



**వేద న్యూస్, డెస్క్:**

తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని ఫిరాయింపు నోటీసులు అందుకున్న 8 మంది ఎమ్మెల్యేలు స్పీకర్‌కు వివరణ ఇచ్చినట్టు తెలిసింది. గులాబీ పార్టీ అభ్యర్థులుగా ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్‌లో చేరారని, వీరిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. కాగా, తాము అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామని, ఈ మేరకు సభాపతి నోటీసులకు 8 మంది ఎమ్మెల్యేలు సమాధానం ఇచ్చారు. అయితే, కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం మరింత గడువు కావాలని స్పీకర్‌ను కోరినట్టు సమాచారం. ఎమ్మెల్యేల సమాధానాలను ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్పీకర్ పంపించారు.

**- వివరణ కోరుతూ నోటీసులు**

ఈ నేపథ్యంలో స్పీకర్ వీరి నుంచి వివరణ కోరుతూ నోటీసులు జారీచేశారు. స్పీకర్ కార్యాలయం నుంచి తాఖీదులు అందుకున్న 10 మంది ఎమ్మెల్యేల్లో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, సంజయ్, గూడెం మహిపాల్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావు ఉన్నారు. వీరు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు లిఖితపూర్వకంగా సమాధానా లిచ్చారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం సమాధానాలివ్వడానికి తమకు మరికొంత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్టు తెలుస్తున్నది.

**- పలు జడ్జిమెంట్ల ప్రస్తావన**

తమపై చేసిన ఆరోపణలపై 8 మంది ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణలో పలు లీగల్ జడ్జిమెంట్లను కూడా ఉదహరించినట్టు వినికిడి.తాము బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని, అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రిని కలిశామని ఆ సందర్భంగా మర్యాదపూర్వకంగా కండువా కప్పారని వివరించినట్టు సమాచారం. సీఎం స్థాయి వ్యక్తి కండువా కప్పుతున్నప్పుడు తిరస్కరించడం సంస్కారం కాదనే భావనతో కప్పుకున్నామని, పైగా అది కాంగ్రెస్ పార్టీ కండువా కాదని అని 8 మంది ఎమ్మెల్యేలు వేర్వేరుగా వివరణ ఇచ్చినట్టు సమాచారం.

**- ఒక్కొక్కరిగా వేర్వేరుగా వివరణ**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తన వివరణలో తన ట్విటర్ హ్యాండిల్‌లోనూ బీఆర్ఎస్ అనే ఉంటుందని, కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా కొందరు నియోజకవర్గంలో ఫ్లెక్సీలు కడితే వారిపై చట్టపరంగా ఫిర్యాదు చేశానని కృష్ణమోహన్‌రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. తానూ ఇప్పటికీ బీఆర్ఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగానే పనిచేస్తున్నానని తమ ఇంట్లో, కార్యాలయంలోనూ కేసీఆర్ ఫొటో ఉంటుందని తెలిపినట్లు సమాచారం. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వివరణను పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, అరెకపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌ల వివరణలను డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌ల వివరణలను జగదీశ్‌రెడ్డికి, గూడెం మహిపాల్‌రెడ్డి, కాలె యాదయ్యల సమాధానాలను చింతా ప్రభాకర్‌కు, తెల్లం వెంకట్రావు వివరణను కేపీ వివేకానందకు అందేటట్లుగా స్పీకర్ ఏర్పాట్లు చేశారని తెలుస్తోంది. పార్టీ ఫిరాయింపు నోటీసులపై ఎమ్మెల్యేలిచ్చిన వివరణలను బీఆర్ఎస్ లీగల్ సెల్ పరిశీలనకు పంపింది. వారిపై ఫిర్యాదు చేసినప్పుడు తాము సమర్పించిన ఫొటోలు, వీడియోలు, పత్రికా కథనాలు ఇప్పుడు వివరణలో పేర్కొన్న అంశాలపై న్యాయ నిపుణులు విశ్లేషణ జరుపుతు న్నారు. సభాపతి నుంచి లేఖలు అందడంతో 13వ తేదీలోగా తమ అభ్యంతరాలను పంపేందుకు గులాబీ పార్టీ సన్నద్ధమవుతోంది.



## రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు

- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు

**వేద న్యూస్, హనుమకొండ:**

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ కు జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత పదవుల్లో ఒకటైన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలుపొందిన సీపీ రాధాకృష్ణన్ తన పదవి కాలంలో ఉపరాష్ట్రపతి బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆశిస్తున్నట్లు వాసు వడ్లూరి పేర్కొన్నారు.

## ఆధార్ కార్డు తప్పనిసరి



**వేద న్యూస్,కోనరావుపేట:**

యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకురావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు.మండలానికి మొత్తం ఎన్ని బస్తాల యూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకోగా, మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డీఏఓ తీసుకువెళ్ళారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.



## ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్


**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళలు ముందడుగు వేసి అభివృద్ధిని సాధించవచ్చని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలో మహిళలు తీసుకొనే లోన్ తో ఆర్థికంగా ఎదగాలని, జమ్మికుంట మున్సిపాలిటీ ప్లాస్టిక్ నిర్మూలనకు మహిళలు ముందడుగు వేస్తే సంపూర్ణంగా నిర్మూలించవచ్చని చెప్పారు. మహిళా సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు జ్యూట్ బ్యాగ్స్ అందించామని, మహిళలు కూరగాయలకు, ఎటువంటి షాపింగ్ లకు వెళ్లినప్పుడు వాటినే ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించాలని పేర్కొన్నారు. మహిళలు సంఘం నుండి తీసుకొనే లోన్ ఇప్పటి వరకు 20.00 లక్షలు ఉండగా, అది కోటి రూపాయల వరకు తీసుకోవాలని, మహిళలు ఆ లోన్ తో ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి ఎదగాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెల్లడించారు. కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సి. ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ఫ్ ఆర్పి సరళ తో పాటు సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వెబినార్

- 'భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా సుంకాల ప్రభావం' అనే అంశంపై..

**వేద న్యూస్, జమ్మికుంట:**




జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీ అర్ధశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా సుంకాల ప్రభావం' అనే అంశంపై ఒకరోజు జాతీయ వెబినార్ శుక్రవారం నిర్వహించారు. ఇందులో ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ.. అమెరికాసుంకాల ప్రభావం వలన మనదేశంలోని ఫార్మ, టెక్స్టైల్స్, జ్యువెవెలరీ రంగాలు ప్రభావితం అవుతాయని తెలిపారు. ప్రముఖ వక్త, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలపై భారతీయ మండలి కన్సల్టెంట్ పులిపాక సంజయ్ మాట్లాడుతూ.. అమెరికా విధించిన సుంకాల ప్రభావం వలన మనదేశంలోని వివిధ రంగాలలోని ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని తెలిపారు. ఈ సుంకాల అవరోధాలను ఏ విధంగా అధిగమించాలో, ప్రత్యామ్నాయ మార్కెట్లను కనుగొనాలో వివరించారు. మరొక వక్త ప్రొఫెసర్ వరప్రసాద్ మాట్లాడుతూ అమెరికా సుంకాల వలన ప్రభావితమయ్యే రంగాలను రక్షించడానికి ప్రభుత్వం ఉపశమన చర్యలు తీసుకోవాలని సూచించారు. అమెరికా సుంకాల వలన భారత దేశ స్థూల జాతీయోత్పత్తి రేటు 0.3 నుండి 0.5 వరకు తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో వెబినార్ కన్వీనర్ డాక్టర్ రాజేంద్రము, ఐక్యుఏసి సమన్వయకర్త డాక్టర్ ఎస్.ఓ కుమార్ వక్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో 48 మంది ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అతి భారీ వర్షాలు

**వేద న్యూస్ డెస్క్:**



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

మిగతా 4వ పేజీలో..



## శరన్నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్ల పరిశీలన

**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం దసరా శరన్నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న,గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్ బింగి సతీష్ తదితరులున్నారు. అనంతరం దేవాలయ ధర్మకర్తగా కటకం రాములు తో దేవాలయ కార్యాలయంలో సహాయ కమిషనర్ కార్యాలయ పర్యవేక్షకులు కె. కుమారస్వామి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి. కాంతికుమార్, సిబ్బంది మరియు భక్తులు అనేకమంది పాల్గొన్నారు.

వేద న్యూస్

శనివారం సెప్టెంబర్ 13, 2025

## రిహాబిలిటేషన్ సెంటర్

# ప్రారంభించిన ఎమ్మెల్యే



**వేద న్యూస్, హన్మకొండ:**

హంటర్ రోడ్ మెడికవర్ హాస్పిటల్ లో పేషంట్ల కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన రిహాబిలిటేషన్ సెంటర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన హనుమకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపిస్తున్న హాస్పటల్లో డాక్టర్స్ సిబ్బందికి అభినందిస్తూ పేషంట్లే అఘోర పరచకుంట మంచిగా ట్రీక్వెంట్ చేసే హాస్పటల్ పేరు ప్రఖ్యాతనం కాపాడాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు,డివిజన్ అధ్యక్షులు సురేందర్,పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ




**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 19,20,21 తేదీలో జరుగనున్న ఫోటో ఎక్స్పోకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేముల చిరంజీవి, ఉపాధ్యక్షులు దూస రాజశేఖర్,సభ్యులు బిల్లా రవీందర్, , బొజ్జ వెంకటేష్ దూస రాకేష్, కత్తెరపాక వేణు,అల్వాల రాము, తదితరులు పాల్గొన్నారు.

# నరకాన్ని తలపించేలా రోడ్డు

**వేద న్యూస్,శాయంపేట:**



శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామం నుండి గంగిరేణి గూడెం గోరుకొత్తపల్లి, రేగొండ ,భూపాలపల్లి, కాలేశ్వరం వెళ్ళుటకు నర్సంపేట నుండి వయా మల్లంపల్లి ద్వారా ప్రయాణించే ప్రయాణికులకు సౌకర్యార్థం గత పది సంవత్సరాల క్రితం అప్పటి శాసనసభ స్పీకర్ మధుసూదననా చారి కాట్రపల్లి నుండి గంగిరేణి గూడెం వరకు ఒక కోటి 16 లక్షలతో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను బీ టీ రోడ్డు వేసారు కానీ పాలకుల నిర్లక్ష్యానికి గురై కనీసం కాలిబాటలో కూడా నడవలేని దుస్థితి నెలకొంది అని కాట్రపల్లి మాజీ ఎంపీటీసీ షేక్ అనిఫా గౌస్ అన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను పట్టించుకోవడం లేదు అన్నారు .గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి అనేక రోగాల బారిన ప్రజలు పడుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించక కేంద్రప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు రాకుండా రాష్టంలో రాక్షస పాలన కొనసాగుతుంది అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగ గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఇప్పట్లో ఎన్నికలు నిర్వహిస్తే కనీసం ఒక్క సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ని కుడా గెలుచుకోలేని దుర్భార స్థితిలో ఉందని కాంగ్రెస్ భయపడుతుందని అందుకని ఎలక్షన్స్ నిర్వహించకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు చొరవ తీసుకొని ఈ రహదారిని మరమ్మత్తు చేయించాలని అన్నారు.

# ఘనంగా హిందీ దినోత్సవం

**వేద న్యూస్, వరంగల్:**




దేశాయిపేటలోని సికేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఏసీ సెమినార్ హాల్లో ఆధునిక హిందీ భాషకు బాధ్యుడైన భరతేంద్ హరిచంద్ర చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశ భిన్న సంస్కృతులకు , బిన్న భాషలకు నిలయమని తెలిపారు.దేశంలో వివిధ రకాల భాషలు ఉన్నప్పటికీ హిందీ జాతీయ అధికార భాష గా గుర్తించబడింది అని తెలిపారు. హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించిన హిందీ విభాగం అధ్యాపకులను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఎల్.వి. వరప్రసాదరావు మాట్లాడుతూ హిందీ భాష ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి ఇది దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా ఉపయోగపడుతుంది తెలిపారు.హిందీ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ జయంతి మాట్లాడుతూ హిందీ భాష ప్రాధాన్యత గురించి వివరించారు .పలువురు విద్యార్థులు హిందీ కవితలు చదివి వినిపించారు. అనంతరం డాక్టర్ జయంతి రాసిన ‘ కృష్ణ అగ్నిహోత్రి కి కహానీ హెూకి సామాజిక చేతన ‘అనే పరిశోధక గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. వి జయపాల్ రెడ్డి, డాక్టర్ ఎస్ కే ఆయేషా, కెప్టెన్ డాక్టర్ పి .సతీష్ కుమార్, లైబ్రేరియన్ ఎస్ .అనిల్ కుమార్, సూపరిండెంట్ జీ. శ్రీనివాస్, అతిధి అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్, హన్మకొండ:**




జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఏ అప్పయ్య ఉపకేంద్రం కడిపికొండను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపకేంద్రంలో హాజరు పట్టికను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాడు వారికి అందుతున్నటువంటి సేవలు, ఏం ఎన్ సి రిజిస్ట్రేషన్, డ్రైడే కార్యక్రమం, ఫీవర్ సర్వే, టీబి న్యూట్రిషన్ కిట్స్ సప్లై, ఉప కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు తెలుసుకొని అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కడిపికొండ ను సందర్శించి కడిపికొండ లో ల్యాబ్ ,ఫార్మసీ వార్డు ,లేబర్ రూమ్ ,ఆయుష్ క్లినిక్ చూసి ఫీవర్ సర్వే ,ఈడి లిస్టును పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు అందరు అందుబాటులో ఉండాలని, జ్వర నిర్ధారణ సర్వే, డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా చేయాలని , ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వీరితో పాటుగా కడిపికొండ వైద్యాధికారిని డాక్టర్ శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్లు, సీనియర్ అసిస్టెంట్, హెల్త్ అసిస్టెంట్, సిస్టర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్,వరంగల్:**




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థల్లో ఒకటైన ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79 వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్డులో గల ఓరియంటల్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 7 దశాబ్దాలుగా భారతదేశంలో భీమా రంగంలో సేవలందిస్తూ పాలసీదారుల మన్ననలను పొందుతున్న ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ విజయ ప్రయాణానికి కారణమైన సహ ఉద్యోగులకు, ఏజెంట్లకు, పాలసీదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారాన్ని అందిస్తూ కంపెనీ ఎదుగుదలలో పాలుపంచుకోవాలని కస్టమర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్యాచ్ మేనేజర్ కొల్లూరు రాజు తోపాటు అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ భార్గవ్, ఆఫీసర్ శ్రీనివాస్, క్యాషియర్ రాజేంద్రప్రసాద్, కార్యాలయ సిబ్బంది, 50 మంది ఏజెంట్లు మరియు పాలసీదారులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ పోలీసులు ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్,వేములవాడ:**

జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ

జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విస్తృత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు

**వేద న్యూస్,శాయంపేట:**

ప్రజా ప్రభుత్వం గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా శుక్రవారం రోజు హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో గ్రామ పాలనాధికారులు (జీపీవో) జిల్లా కలెక్టర్ శాయంపేట మండలం లో ఉన్న పదమూడు రెవెన్యూ గ్రామాలకు పది క్లస్టర్ గా చేసి ఒక్కొక్క క్లస్టర్ కు ఒక్కొక్క గ్రామ పాలన అధికారి నీ నియమిస్తూ కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజు పదిమంది గ్రామ పాలన అధికారులు శాయంపేట కార్యాలయంలో తహసిల్దార్ సమక్షంలో నియామక పత్రాలు ఇచ్చి విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, డిటి ప్రభావతి, ఆర్ ఐ లు డి రమేష్, ఏం రమేష్ లు పాల్గొన్నారు.




# చేనేత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వేద న్యూస్, హుజూరాబాద్ ప్రతినిధి:**



వీణవంక మండలం వల్బపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బూర శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన రూ.10 వేల ఆర్థిక సాయం అందజేయాలని సూచించారు. ఆ మేరకు ఫౌండేషన్ వారు సాయానికి సంబంధించిన చెక్కు శుక్రవారం కార్మికుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బూర పోశెట్టి బూర శ్రీనివాస్, నామని విజేందర్ తదితరులున్నారు.

# బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్, నాయకత్వంలో సేవాపక్షం మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబాల శ్రీనివాస్, హాజరై సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేయవలసిన పలు కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, జన్మదినాన్ని పురస్కరించుకుని, బిజెపి బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం కార్యక్రమం నిర్వహిస్తారు. 15 రోజులపాటు జరిగే సేవ కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, మేధావుల సదస్సులు, మోడీ, జీవితం పై ప్రదర్శనలు, క్రీడా పోటీలు, చిత్రలేఖనం పోటీలు, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు దారి నరసింహ చారి,సేవా పక్షం కన్వీనర్ గుడి రవీందర్ రెడ్డి, సారంపల్లి రాజు, కిరణ్,మెరుపుల గంగాధర్ ,గంగాధర్ చారి ,కొండమ్ శ్రీనివాస్ రెడ్డి,అమెరిశెట్టి గంగయ్య, కల్యాణ అనిల్, రాచర్ల రాజేశం, ఎర్ర శ్రీకాంత్,చంద్రయ్య, రాజు,వినయ్, నవీన్ , కిరణ్,మహేష్,మధు,రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరపత్రాల ఆవిష్కరణ

**వేద న్యూస్, కాజీపేట :**



హనుమకొండ జిల్లా, కాజీపేట మీడియా పాయింట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో సెప్టెంబర్ 22న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మాదిగల కృతజ్ఞత సభ కరపత్రాలను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాలు మాదిగ ఆశ, ఆకాంక్షలను నెరవేరుస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 22 వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతి లో జరగబోయే మాదిగల కృతజ్ఞత సభ కు యావత్ మాదిగ జాతి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు ఆశీర్వాదం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య, వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఎడ్ల ఉపేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరపు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాదె మైపాల్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కమలాపురం మండల అధ్యక్షులు కుమ్మరి నాగేశ్వరరావు, తొర్రూరు మండల అధ్యక్షులు సంకినేని సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### శరన్నవరాత్ర మహోత్సవముల

# ఏర్పాట్ల పరిశీలన



**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం దసరా శరన్నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న,గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్ బింగి సతీష్ తదితరులున్నారు. అనంతరం దేవాలయ ధర్మకర్తగా కటకం రాములు తో దేవాలయ కార్యాలయంలో సహాయ కమిషనర్ కార్యాలయ పర్యవేక్షకులు కె. కుమారస్వామి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, మోతుకూరి మయూరిరామేశ్వరరావు, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి. కాంతికుమార్, సిబ్బంది మరియు భక్తులు అనేకమంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అతి భారీ వర్షాలు



అలాగే మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రేపు నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఎల్లుండి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం నాడు ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.



# బిజెపి,బిఆర్ఎస్ తోడుదొంగలే

**వేద న్యూస్, మెట్ పల్లి :**




జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అధ్యక్షతన రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ సత్యం రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిన్న జరిగిన బీజేపీ మీడియా సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడిన మాటలన్నీ వట్టి మాటలేనని,మొదటిసారి ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ అని ప్రశ్నించారు. తిరిగి మరో మారు ఎన్నికల స్టంట్ గా షుగర్ ఫ్యాక్టరీ తెరపైకి తెచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అరవింద్ షుగర్ ఫ్యాక్టరీ పట్టించుకోలేదని అన్నారు. అప్పటి పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసి దానికి ఒక కమిటీని నియమించి ఏకకాలంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి పది సంవత్సరాలుగా ఉన్న బకాయిలలో 175 కోట్ల బకాయిలు చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అసలు షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడి జిల్లా అధ్యక్ష పదవికి యాదగిరి బాబును రైతులు, ప్రజల ముందు నవ్వుల పాలు కావద్దని వాకిటి సత్యం రెడ్డి హితవు పలికారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయం రైతులు మర్చిపోలేదని,రైతులపై టిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను సైతం రైతులు మర్చిపోలేదన్నారు. అంతేకాకుండా ఖచ్చితంగా నన్ను భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ నియోజకవర్గ ఎంపీగా నన్ను గెలిపిస్తే నేను షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వాన్ని ఒప్పించి తెరిపించకపోతే నా సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీని నేనే కట్టిస్తానని ఎంపి అరవింద్ చేసిన వాగ్దానం చేసిన మాట నిజం కాదా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ రెండు పార్టీలు ప్రజల్ని మోసం చేస్తేనే గుణపాఠంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడ్డదని దానిని ఓరువలేని తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదల్లే కార్యక్రమాల్ని మానుకోవాలని హితవు పలుకారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన,ప్రజల కొరకు పని చేస్తుందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని మీరెన్ని అబద్ధపు మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని రైతులెప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,సింగరపు అశోక్,శంకర్,గణేష్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్,రంజిత్, అన్వర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘం

# రాష్ట్ర కార్యదర్శిగా రాజయ్య

**వేద న్యూస్, జమ్మికుంట:**



రాష్ట్రంలో మున్నూరు కాపుల ఐక్యత కోసం సంఘ ప్రతిష్ఠ కోసం కృషి చేయాలని, రాజకీయాలకు అతీతంగా తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రయత్నం చేయాలని అప్పుడే మనం ఆర్థికంగా, రాజకీయంగా బలపడతామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బలపడతామని పుట్టం పురుషోత్తమరావు అన్నారు. రాజయ్య పటేల్ ను సంఘ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్టు తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శుక్రవారం నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజూరాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొన్నగంటి రవి పిజెఆర్ పటేల్, ఆకుల తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారుపుట్టం పురుషోత్తమరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజూరాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొన్నగంటి రవి పిజెఆర్ పటేల్, ఆకుల తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోయిన దుండగులు

### – వ్యాపారిని బెదిరించి ఏకంగా రూ.40లక్షలను లాకున్నారు

**వేద న్యూస్ డెస్క్:**

తెలంగాణలో క్రైమ్ రేటు తక్కువగా ఉందని పోలీసు అధికారులు చెబుతున్నా నగరంలో నేరాలు మాత్రం ఆగడం లేదు. పోలీసులు ఎంత నిఘా పెట్టినా, భద్రతా చర్యలు చేపట్టినా నేరాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎక్కడో ఓ చోట అక్రమార్కులు తమ పనితనాన్ని చూపెడుతూనే ఉన్నారు. తాజాగా.. నగరంలోని శంకర్ పల్లి మున్సిపాలిటీలో మరోసారి అక్రమార్కులు రెచ్చిపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన స్టీల్ వ్యాపారిని బెదిరించి రూ.40లక్షలను దుండగులు లాకున్నారు. అయితే.. డబ్బుతో పారిపోతుండగా కొత్తపల్లి వద్ద దుండగుల వాహనం బోల్తాపడినట్లు పేర్కొన్నారు. దీంతో కొంత నగదు అక్కడే వదిలేసి పారిపోయినట్లు చెప్పారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నట్లు వివరించారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

### కబడ్డీ విజేత ఎస్ఆర్

# అండ్ బిజిఎన్ఆర్



**వేద న్యూస్ కేయూ క్యాంపస్:**

ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ ఫైనల్స్‌లో ఖమ్మం ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. కాలేజీ జట్టు విజయం సాధించింది. ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ పోటీలో ఖమ్మం, ఎస్.ఆర్.%డ%బి.జి.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీ జట్టు ఘనవిజయం సాధించింది. హనమకొండకు చెందిన వాగ్దేవి కాలేజీ జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత పోటీలో కేవలం రెండు పాయింట్ల తేడాతో ఖమ్మం జట్టు విజేతగా నిలిచింది. ఈఫైనల్ మ్యాచ్ శుక్రవారం విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ నేతృత్వంలో నిర్వహించబడింది. ఫైనల్స్ లో ఖమ్మం జట్టు 28 పాయింట్లతో విజేతగా నిలిచింది. వాగ్దేవి జట్టు 26 పాయింట్లు సాధించాయి. విజేత జట్టుకు మొదటి బహుమతి మరియు రన్నరప్ జట్టు కు రెండవ బహుమతి లను స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్‌లు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. కుమారస్వామి, తదితరులు జత్య, కిరణ్ గౌడ్, సోమన్న, పాషా, పల్లవి, సుమన్, బుచ్చన్న, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



వేద న్యూస్

శనివారం సెప్టెంబర్ 13, 2025

# నాన్న ప్రేరణతో..



- చదువులో రాణించి.. తెల్లకోటు ధరించి ప్రజా సేవలో..
- ఎంబీబీఎస్‌లో గోల్డ్ మెడల్ అందుకున్న డాక్టర్ అనిత
- ఎంఎస్ జనరల్ సర్జన్‌గానూ పట్టా పొందిన వైద్యురాలు
- ఎన్నో రకాల ఆపరేషన్లు చేసి రోగులకు పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్

**వేద న్యూస్, జమ్మికుంట:**

సింగరేణి ప్రాంతం నుంచి వచ్చిన వారు ప్రపంచంలో ఎక్కడైనా రాణిస్తారనే నానుడిని అక్షరాలా నిజం చేస్తున్నారు డాక్టర్ అనిత కొత్త. వైద్యం అంటే సేవ చేయడమేననే లక్ష్యంతోనే ఆమె ముందుకు సాగుతున్నారు. తెల్లకోటు ధరించి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన, ఆశయానికి చిన్ననాటనే ఆమె మనసులో బీజం పడింది. తండ్రి సింగరేణిలో పని చేస్తూ..అలసిపోయి ఇంటికి వస్తుండటం బాల్యంలోనే గమనించింది. గని కార్మికులకు తరచూ ఆరోగ్య సమస్యలు వస్తుండటంతో వారిని హైదరాబాద్‌కు పంపేవారు. ఈ నేపథ్యంలోనే వైద్యురాలు కావాలని తండ్రి ప్రేరణతో అనిత.. చదువులో ఎంతో ప్రతిభ కనబరిచి ముందుకు సాగారు. తన కల సాకారానికి కష్టపడి చదివారు. వైద్య చదువులో గోల్డ్ మెడల్ సంపాదించిన అనిత.. కొంత కాలం పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ హాస్పిటల్‌లో వైద్య సేవలు అందించడం విశేషం. వృత్తిలో నైపుణ్యాన్ని సంపాదించిన డాక్టర్ అనిత.. సేవాభావాన్ని ఆచరణలో చూపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**- బెస్ట్ డాక్టర్‌గా గుర్తింపు**

గోదావరిఖనికి చెందిన శంకరయ్య-లక్ష్మీ దంపతులకు 1987, మే 1న కార్మిక దినోత్సవం రోజున అనిత జన్మించారు. సింగరేణి కాలరీస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న శంకరయ్య దంపతులకు కార్మిక దినోత్సవం రోజున కూతురు పుట్టడంతో అంతులేని ఆనందంతో ఆ కుటుంబం మురిసిపోయింది. ఇక చిన్ననాటనే తన లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఆమె..చదువుల్లో ఎంతో ప్రతిభ కనబర్చారు. అనిత విద్యాభ్యాసం మొత్తం గోదావరిఖనిలో జరిగింది. ఇంటర్మీడియెట్ విజయవాడలో చదివిన ఆమె..శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆ సమయంలో ప్యాతాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం అదే వర్సిటీలో ఎంఎస్ జనరల్ సర్జన్‌గా పట్టా పొందారు. ఆ తర్వాత ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వరల్డ్ ల్యాపరోస్కోపీ సెంటర్‌లో శిక్షణ పొందారు. అది మొదలు ఎన్నో రకాల ఆపరేషన్లు చేశారు. ఈ క్రమంలోనే ప్రజల్లో బెస్ట్ డాక్టర్‌గా గుర్తింపు పొందారు. ఎంతో మంది రోగులకి పునర్జన్మ ప్రసాదించారు. మానవత్వానికి, సేవకు మారుపేరు అయిన పవిత్ర వైద్య వృత్తిలో ఉత్తమ వైద్య సేవలందిస్తూ ముందుకు సాగుతున్నారు. కొంత కాలం పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ హాస్పిటల్‌లో వైద్య సేవలు అందించారు. అనంతరం కుటుంబరీత్యా జమ్మికుంటకు వచ్చి తన సేవలు సంజీవని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో కొనసాగిస్తున్నారు. ఎంఎస్, ఎఫ్ఎంఏఎస్..డాక్టర్ అనిత కొత్త జీవిత భాగస్వామి కూడా డాక్టరే. అనిత భర్త డాక్టర్ ఊడుగుల సురేశ్ ఎండీ జనరల్ ఫిజీషియన్‌గా 'సంజీవని' ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు.

# మంచిర్యాల జిల్లాలో పులి సంచారం

**వేద న్యూస్ డెస్క్:**



మంచిర్యాల జిల్లాలో పులి సంచారం స్థానికులలో కలకలం రేపింది. జిల్లాలోని జన్నారం మండలంలో శుక్రవారం ఉదయం రహదారిపై పులి కనిపించింది. దీంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సింగరాయపేట-దొంగపెల్లి రహదారి పక్కన ఉన్న కల్వర్టుపై కూర్చొని గాండ్రిస్తూ కనిపించింది. దీంతో వాహనదారులు కాసేపు అక్కడే ఆగిపోయారు. పులిని తమ ఫోన్లలో బంధించారు. కాసేపటికి పులి అక్కడి నుంచి వెళ్లిపోవడంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. అయితే, పులి సంచారం నేపథ్యంలో వాహనదారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరించారు. ఒంటరిగా వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. పులిని బంధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

# జర్నలిస్టులను భయపెడుతారా..?

**వేద న్యూస్ డెస్క్:**



రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన టీ న్యూస్ ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మేడారం జాతర అభివృద్ధిపై మంత్రుల రివ్యూ సమావేశం

**వేద న్యూస్, హైదరాబాద్ :**



ఆసియా ఖండ%శీ%లో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతరను మరింత విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందు కదులుతుంది. ఆదివాసీ కోయ సంస్కృతి సంప్రదాయాలు, మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లానుపై శుక్రవారం సచివాలయంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారిక కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ సమీక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని ఆదేశించారు. పనుల్లో ఆదివాసీ కోయ సాంప్రదాయం స్పష్టంగా కనిపించాలని... అందుకు సంబంధించిన విషయ%శీ%లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని గుర్తు చేశారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలి

- గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి
- భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**వేద న్యూస్ డెస్క్:**

గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

గోదావరి పుష్కరాల సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ, సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీరం వెంట దాదాపు 74 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకని వాటిని మొదట అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఆలయాల అభివృద్ధితో పాటు ఆయా ప్రాంతాల్లో శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలని చెప్పారు.

మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సూచించారు. గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాలను సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అలాగే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.

దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## యాకుత్‌పురా మ్యాన్‌హోల్

# ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ
- జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్నాయని వెల్లడి

**వేద న్యూస్ డెస్క్:**



కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో బయటపడిందని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు. జీహెచ్ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ శాఖలోని మూడు కీలక విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాసుల వేటపైనే దృష్టి పెట్టారని, పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగర ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073